క్లుప్తంగా

షబ్బీర్ అలీకి కేబినెట్‌లో చోటు కల్పించాలి

నిజామాబాద్ సిటీ : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించాలని మైనారిటీ నాయకులు కోరారు. నగరంలోని ఆటోనగర్‌కు చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు షేక్ జాఫర్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఈవిషయమై ఉత్తరం రాశారు. మహ్మద్ అలీ షబ్బీర్ మైనారిటీ రిజర్వేషన్లు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు.

విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలి

ధర్పల్లి: విద్యార్థులు ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించడం ద్వారా ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని పాఠశాల కరస్పాండెంట్ అల్లాడి శ్రీకాంత్ అన్నారు. మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ పాఠశాలలో ఇంగ్లీష్ భాషను సులభతరంగా నేర్చుకునే విధంగా ఇంగ్లీష్ ఫెస్ట్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్‌ని సులభతరంగా అర్థమయ్యేలా నృత్య, నాటకాల రూపంలో వివిధ ప్రదర్శనలు విద్యార్థులు చేపట్టారు. హెచ్‌ఎం సాధన, డైరెక్టర్ ప్రశాంత్ గౌడ్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం సందర్శన

ఇందల్వాయి: పీఎం శ్రీ పథకంలో భాగంగా రుద్రూరు వ్యవసాయ విశ్వ విద్యాలయ సందర్శనకు ఎల్లారెడ్డిపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు బుధవారం వెళ్లారు. నూతన వ్యవసాయ పద్ధతులు, నూతన వంగడాల ఆవిష్కరణ, వాతావరణ నమోదు ప్రక్రియ, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి అంశాలపై అధికారులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

డిచ్‌పల్లి: విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ సుశాంత్, ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు బుధవారం డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ఇందల్వాయి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కునే విధానంపై అవగాహన కల్పించారు. ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ మానస, ఆరోగ్య సిబ్బంది రాజేందర్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్త భువనేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఐద్వా ఆవిర్భావ దినోత్సవం

నిజామాబాద్‌సిటీ : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆవిర్భావ దినోత్సవం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం నాందేవ్‌వాడలోని పార్టీ కార్యాలయంలో జెండాను జిల్లా కార్యదర్శి సుజాత ఆవిష్కరించారు. నాయకులు అనిత, వనజ, కవిత, శ్రావ్య, లక్ష్మీ, తదితరులున్నారు.

దివ్యాంగుడికి వాహనం అందజేత



సిరికొండ: మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు గొర్రె హరీష్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకుడు గ్యామ శోభన్ మూడు చక్రాల ఎలక్ట్రిక్ వాహనాన్ని బుధవారం అందజేశారు. నడవడానికి హరీష్ ఇబ్బంది పడుతుండటం గమనించిన శోభన్ ఉదారతతో వాహనాన్ని వితరణ చేశారు. దివ్యాంగుడికి ఆసరాగా నిలిచిన శోభన్‌ను గ్రామస్తులు అభినందించారు. యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాము, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు ఆసిఫ్, గ్రామ శాఖ అధ్యక్షుడు దిగంబర్ పాల్గొన్నారు.

తెలుగు వెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం



నిజామాబాద్ రూరల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుధవారం తెలుగువెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో నగరంలోని కోటగల్లిలోని గాయత్రి వైదిక విద్యాలయం ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను సంస్థ తరపున కార్యదర్శి చంద్రశేఖర్ సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిరంజన్ , మహిళా ఉపాధ్యాయులు నందిని, వనిత, శేషుకుమారి, గాయత్రి, విద్యార్థులున్నారు.

గ్రామాల్లో కామదహనం



కాముని దహనం చేస్తున్న బర్దీపూర్ గ్రామస్తులు

నిజామాబాద్ రూరల్ : జిల్లాలోని గ్రామాల్లో సారగమ్మ దేవత కొలువున్న గ్రామాల్లో కామదహనాన్ని ఒక్కరోజు ముందు చేపట్టారు. ప్రతి ఇంట్లోనుంచి పిడకలు సేకరించి గ్రామ ప్రధాన కూడలి వద్ద కామదహనం నిర్వహించారు. కామదహనం చుట్టూ మహిళలు, పిల్లలు మొక్కులు తీర్చుకుంటారు. తరువాత రోజు హోలీ పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారమని ఆయా గ్రామాల పెద్దలు పేర్కొన్నారు.

నేడు నగరంలో..

నగరంలోని వివిధ ప్రాంతాల్లో కామ దహన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో వివిధ మూలికలతో కామ దహనం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

'విజయగాథ'కు డీఈవో అభినందన



ఉపాధ్యాయుడిని అభినందిస్తున్న డీఈవో

మోపాల్: హైదరాబాద్‌లోని ఎస్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో ఆహ్వానించిన పాఠశాలల విద్యార్థుల విజయగాథలు విభాగంలో మోపాల్ మండలంలోని సిర్‌పూర్ ఉన్నత పాఠశాల ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు బుధవారం డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి అశోక్ తెలుగు విజయగాథను పరిశీలించి హెచ్‌ఎం, ఉపాధ్యాయులను అభినందించారు. సిర్‌పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 2024–25 విద్యాసంవత్సరానికి తెలుగు విభాగంలో అనేక పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు గెలుచుకున్నారు. ఈ వివరాలను పొందుపర్చిన తెలుగు విజయగాథను ఎస్‌సీఈఆర్‌టీ వారు రాష్ట్రస్థాయి మ్యాగజైన్‌లో ప్రచురించడానికి ఎంపిక చేశారని హెచ్‌ఎం సత్యనారాయణ తెలిపారు. డీఈవోను కలిసి సిర్‌పూర్ తెలుగు విజయగాథను చూపించి, వారి ద్వారా ఎస్‌సీఈఆర్‌టీకి పంపించామన్నారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ కాసర్ల నరేష్‌రావు పాల్గొన్నారు.

17, 18 తేదీల్లో అంగన్‌వాడీల సమ్మె

నిజామాబాద్ సిటీ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హామీల అమలుచేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17, 18న అంగన్‌వాడీల సమ్మె నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రమేష్‌బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం జిల్లా ఐసీడీఎస్ కార్యాలయంలో నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్వర్ణ, వాణి, రాజ్యలక్ష్మి, లావణ్య,పద్మ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ వసూళ్లలో మెప్మా సిబ్బంది



కాలూరులో పన్ను వసూలు చేస్తున్న సిబ్బంది

నిజామాబాద్ సిటీ: మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన పన్నుల వసూళ్లను మెప్మా సిబ్బంది చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ ఆదేశాల మేరకు బల్దియాలోని మెప్మా సిబ్బంది, ఆర్‌పీలు, సీవోలు పన్నుల వసూళ్లను మొదటిరోజు ప్రారంభించారు. రెవెన్యూ రికవరీలను టీపీఆర్‌వో చిదుర రమేష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బుధవారం 1వ డివిజన్ పరిధిలోని కాలూరు, ఖానాపూర్‌లలో ఇంటింటికి తిరిగి ఇంటిపన్నులు వసూలు చేశారు. సీవోలు సరిత, ఆర్‌పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా కోర్టులో పీఎన్‌బీ అకౌంట్ల క్యాంప్



జడ్జికి బ్యాంకు బ్రోచర్ అందజేస్తున్న మేనేజర్

ఖలీల్‌వాడి: జిల్లా కోర్టు ఆవరణలో నగరంలోని గుర్బాబాదిలో గల పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్రాంచ్ ఆధ్వర్యంలో జీరో బ్యాలెన్స్ కరెంట్ అకౌంట్లు ఓపెన్ కార్యక్రమం మేనేజర్ జి. మాధవిలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా జడ్జి కుంచాలసునీత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చాలా మందికి జీరో బ్యాలెన్స్ అకౌంట్ ఉపయోగపడుతుందన్నారు. ఈఅకౌంట్‌తో డబ్బులు ఆదా చేయవచ్చని, న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి ఇది సదవకాశమన్నారు. ఖాతాలు అవసరమైనవారు గుర్బాబాదిలోని బ్రాంచ్‌ను సంప్రదించాలని మేనేజర్ మాధవీలత తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రావులపల్లి జగదీశ్వర్ రావు, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, తదితరులున్నారు.

ఆలయాల హుండీ లెక్కింపు



కంఠేశ్వర్‌లోని నీలకంఠేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

నిజామాబాద్ రూరల్: నగరంలోని పలు ఆలయాల హుండీ లెక్కింపును బుధవారం చేపట్టారు. కంఠేశ్వర్‌లోని శ్రీ నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు, ఆలయ కార్య నిర్వాహణాధికారి శ్రీరాం రవీందర్ ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. మొత్తం ఆదాయం రూ. 3,95,689 వచ్చిందని తెలిపారు. జెండాగల్లిలో గల బాలాజీ మందిరం హుండీని దేవాదాయ శాఖ పరిశీలకులు బి. విమల ఆధ్వర్యంలో లెక్కించారు.మొత్తం ఆదాయం రూ, 63,600 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. మాధవనగర్ సాయిబాబా ఆలయంలో జిల్లా అసిస్టెంట్ కమిషనర్ విజయ రామారావు, ఆలయ ఈవో శ్రీరాం రవీందర్ ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. మొత్తం ఆదాయం రూ. 3,00,700 వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గవర్నర్ ప్రసంగంలో అసత్యాలు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్ : గవర్నర్ ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం అసత్యాలు పలికించిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆగ్రహం వ్యక్తంచేశారు. బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ప్రాంగణంలో మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. గవర్నర్‌తో పచ్చి అబద్ధాలు చెప్పించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరూ మోసపోయారని, ఆరు గ్యారెంటీలు ఎక్కడ అమలవుతున్నాయని ప్రశ్నించారు. నిరుద్యోగ భృతి ఏమైందని, ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఎన్ని రూ.కోట్లు బకాయిలు విడుదల చేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలకు ఫండ్ ఇవ్వలేని ప్రభుత్వం.. రాష్ట్రాభివృద్ధికి ఎలా చేస్తుందని విమర్శించారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

సిరికొండ: మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో జిల్లా అంధత్వ నివారణ సమితి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. శిబిరంలో పదకొండు మంది విద్యార్థులకు సమస్యలున్నట్లు గుర్తించి కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఆర్‌బీఎస్‌కె వైద్యురాలు కె రేవతి, ఏఎన్‌ఎం రమణ, ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు, పెన్నులు ...

డిచ్‌పల్లి: మండలంలోని మెంట్రాజ్‌పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు బుధవారం సొసైటీ చైర్మన్ చింత శ్రీనివాస్ రెడ్డి పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ.. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు ఆడెపు సుదర్శన్ కోరిక మేరకు విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేసినట్లు తెలిపారు. సొసైటీ వైస్ చైర్మన్ నవీన్, వీడీసీ సభ్యులు బైరి సాయిలు, రేగుంట శ్రీనివాస్, గుర్రపు రాజేశ్వర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీబీసీ పాఠశాలలో..

నిజామాబాద్ అర్బన్: నగరంలోని వర్నిరోడ్డులోని బీబీసీ పాఠశాలలో విద్యార్థులకు లయన్ సహారా ఆధ్వర్యంలో పరీక్షల ప్యాడ్‌లు, జామెట్రీ బాక్సులు, ఇంగ్లీష్ డిక్షనరీలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సూర్యభగవాన్, నరసింహరావు, ధనుంజయరెడ్డి, టి.ప్రవీణ్‌కుమార్, హెచ్‌ఎం అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు నాణ్యమైన తునికాకు ఇవ్వాలి

డిచ్‌పల్లి : మండల పరిధిలో గల శివాజీ టెలిఫోన్ బీడీ ఫ్యాక్టరీలో బీడీ కార్మికులకు నాణ్యమైన తునికాకు ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం శివాజీ టెలిఫోన్ మేనేజర్లకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కిషన్ మాట్లాడుతూ యాజమాన్యం మొండి వైఖరి విడనాడి 1000 బీడీలకు సరిపడా నాణ్యమైన తునికాకు ఇవ్వాలన్నారు. (టీయూసీఐ) జిల్లా నాయకుడు మురళి, గణేష్ శ్రీధర్ రఘు గోవర్ధన్ సాయిలు నరసయ్య తదితరులున్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన

నిజామాబాద్ అర్బన్ : నగరంలో గుర్తింపులేని ఓ ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయంలో నాయకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అంజలి, రఘురాం మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎలాంటి గుర్తింపు లేకుండా కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డీఈవోకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. స్పందించిన డీఈవో పాఠశాలపై చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. నాయకులు సుబోధ్, నవీన్ కృష్ణ, కుషాల్, దినేష్, తదితరులున్నారు.

ఎన్‌సీసీకి ఎంపికైన ఆదర్శ పాఠశాల

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాల నేషనల్ క్యాడెట్ కార్ప్స్(ఎన్‌సీసీ)కి ఎంపికై నట్లు ప్రిన్సిపల్ గడ్డం రాజేష్‌రెడ్డి తెలిపారు. 12వ బెటాలియన్‌కు చెందిన ఇద్దరు జవాన్లు మహేదియోషెల్కే, వీరేందర్‌సింగ్‌లు పాఠశాల ప్రాథమిక పరిశీలనలో భాగంగా పాఠశాలలో గల సౌకర్యాలు, ఆటస్థలం, విశాలమైన తరగతి గదులను బుధవారం పరిశీలించారు. పరిశీలన అనంతరం పాఠశాల ఎన్‌సీసీకి అన్ని విధాలా అనుకూలంగా ఉందని వారు తెలిపారని ప్రిన్సిపల్ తెలిపారు. ఎన్‌సీసీని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు నక్క కిషన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పసుపు రైతులకు లాభసాటి ధర కల్పించాలి

- ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డికి బీకేఎస్ వినతి



ముప్ప గంగారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీకేఎస్ నాయకులు

సుభాష్‌నగర్: నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు రైతులకు లాభసాటి ధర కల్పించాలని భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ అధ్యక్షుడు కొండెల సాయిరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం నగరంలోని శ్రద్ధానంద్‌గంజ్‌లో పసుపు పంటను పరిశీలించారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కొండెల సాయిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు పడిపోయి పసుపు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. గతేడాది రూ.16వేలు పలికిన పసుపు.. ఈ సీజన్‌లో రూ.10వేలు కూడా పలకడం లేదన్నారు. పసుపు ధరపై బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పరస్పరం విమర్శలు చేసుకోవడం మానుకుని రైతులను ఆదుకోవాలన్నారు. భవిష్యత్‌లో పసుపునకు మద్దతు ధర నిర్ణయించడానికి భారతీయ కిసాన్ సంఘ్ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో బీకేఎస్ నాయకులు నారాయణరెడ్డి, సూర్యారెడ్డి, ఎఫ్‌పీఓ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

పసుపు పరిశ్రమ సందర్శన



పసుపు పరిశ్రమను పరిశీలిస్తున్న మహిళా రైతులు

జక్రాన్‌పల్లి: మండలంలోని మనోహరాబాద్ గ్రామంలో రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పసుపు పరిశ్రమను బుధవారం మహారాష్ట్ర మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాల మహిళలు సందర్శించారు. మహారాష్ట్ర హింగోలి జిల్లా నుంచి పహిని, గిరిగావ్, తూర్పు పింప్రి, పాంగ్రా, సింది, అనే గ్రామాల నుంచి స్మార్ట్ ఆర్గనైజేషన్ సహకారంతో మహిళా రైతులు వచ్చారు. ఈ సందర్భంగా స్మార్ట్ ఆర్గనైజేషన్ మహారాష్ట్ర ప్రభుత్వ రైతు ఉత్పత్తిదారుల సంఘాల అధికారి బాలాజీ రాథోడ్ పసుపు పరిశ్రమ గురించి తెలుసుకున్నారు. స్థానిక జెఎంకెపీయం డైరెక్టర్ తిరుపతి రెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘాల నిర్మాణం, బలోపేతం, మార్కెటింగ్ విషయాలను వివరించారు. కార్యక్రమంలో రొద్ద రుత్విక్ , సభ్యుడు కంఠం మల్లయ్య , మహిళా రైతులు పాల్గొన్నారు.

కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న చిలుక శ్రీనివాస్

నిజామాబాద్‌నాగారం : మోపాల్ మండలంలోని బోర్గాం (పి)లోని ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని సామాజిక కార్యకర్త చిలుక శ్రీనివాస్ ఆరోపించారు. బుధవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఈవిషయమై జిల్లా అధికారులు, ఏసీపీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు సంబంధించి సర్వేనంబర్ 586లో రెండు ఎకరాల 38గంటల భూమి ఉందన్నారు. సందగిరి భూమారెడ్డి, సందగిరి రాజశేఖర్‌రెడ్డి అనుచరులు భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసినందుకు తనపై దాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రవి, బ్రహ్మయ్య, భాస్కర్, రాజమల్లు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం



నిజామాబాద్ అర్బన్ : నగరంలోని బర్కత్‌పుర ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ గ్లకోమా వారోత్సవాల సందర్భంగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్యుడు లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ కంటిలోని నరాలకు ఒత్తిడి పెరిగితే గ్లకోమా సోకుతుందన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృపాల్ సింగ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జేమ్స్ న్యూటన్, రవి చందర్, ప్రమీల, ఆశాలు చిత్ర, సుశీల విద్యార్థులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

జక్రాన్ పల్లి: మండలంలోని కొలిప్యాక్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహ నిర్మాణానికి రజక ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం భూమిపూజ నిర్వహించారు. సాగర్, అజయ్, తిరుపతి, నరేష్, నారాయణ, శ్రీనివాస్, శంకర్, తదితరులున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	88,400	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	81,585	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు


చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	16	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	50
బీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	30	50	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	20	40
వంకాయ	10	20	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	60	110
మెంతికూర	30	50	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	50	70
పుదీనా	40	80	చిక్కుడుకాయ	50	60
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(తెలుగు)-11.00.4.40.10.30 ఛావా(హిందీ)-1.45, 7.40
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-1.30, 7.30 నారి(తెలుగు)-4.40 రా.. రాజా(తెలుగు)-10.30
స్క్రీన్-3	జిగేల్(తెలుగు)-11.00 కింగ్స్టన్(తెలుగు)-1.30, 7.30 రిటర్న్ ఆఫ్ డ్రాగన్(తెలుగు)-4.40, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఛావా(తెలుగు)-10.00 కింగ్స్టన్(తెలుగు)-1.20, 7.40 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-4.20, 10.40
స్క్రీన్-2	సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-10.15 ఛావా(హిందీ)-1.30, 10.50 సివంగి(తెలుగు)-4.50 ఛావా(తెలుగు)-7.30
స్క్రీన్-3	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-10.25 ఛావా(తెలుగు)-1.35 మిక్కీ-17(ఇంగ్లీష్)-4.55, 7.50 కింగ్స్టన్(తెలుగు)-10.45
స్క్రీన్ -4	నారి(తెలుగు)-10.35 మిక్కీ-17(ఇంగ్లీష్)-1.10, జాబిలమ్మ నీకు అంత కోపమా (తెలుగు)-1.30 సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (తెలుగు)-4.05, 10.30 రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్(తెలుగు)-7.20
లలితామహల్	సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు
దేవి	మజాకా(తెలుగు)
నటరాజ్	రిటర్న్ ఆఫ్‌ది డ్రాగన్
విజయ్	ఛావా (తెలుగు)

సంక్షిప్తం

నైపుణ్యాలు పెంచుకుంటే ఉద్యోగాలు

నిజామాబాద్ అర్బన్ : విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకుంటేనే ఉన్నత ఉద్యోగాలు లభిస్తాయని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం కళాశాలలో కామర్స్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగ ఆధ్వర్యంలో రిసర్చ్ మెథడాలజీ ఆఫ్ ప్రాజెక్టు రిపోర్ట్ ప్రిపరేషన్ అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. సెమిస్టర్‌లలో తప్పనిసరిగా ప్రాజెక్ట్ రిపోర్ట్‌లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి వినయ్ కుమార్ భరద్వాజ్ అకాడమీ కోఆర్డినేటర్ గంగాధర్, రంజిత, సుమన్, సంతోష్, సౌందర్య, మౌనిక సుప్రియ, శాంతి శ్రీ ,గంగలత తదితరులు పాల్గొన్నారు.

హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

నిజామాబాద్‌అర్బన్ : ఉపాధ్యాయ, విద్యారంగ హామీలను ప్రభుత్వం అమలు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) అధ్యక్షులు ధర్మేందర్ అన్నారు. బుధవారం ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈసమావేశంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

కూరగాయల పెంపకంపై అవగాహన

నిజామాబాద్‌అర్బన్ : నగరంలో గిరిరాజ్ కళాశాలలో ఉద్యానవన శాస్త్రం అనే అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా వ్యవసాయాధికారి రవీందర్ మాట్లాడుతూ పండ్ల, పూల తోటల పెంపకంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పంటల కోత, నిలువ చేసే పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి. వృక్షశాస్త్ర అధ్యాపకుడు ఉమా కిరణ్, చంద్రశేఖర్ గోపాల్, నరేష్, గంగాధర్‌లు పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్‌లో సౌకర్యాలు కల్పించాలి

నిజామాబాద్ అర్బన్ : ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన ఈహెచ్ఎస్ వెలెనెస్ సెంటర్‌లో సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్–రిటైర్డ్ పర్సన్స్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం వారు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్‌కు వినతి పత్రం అందజేశారు. అలాగే అదనపు గదులు నిర్మించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ అదనపు గది నిర్మించాలని కార్పొరేషన్ కమిషనర్ దిలీప్‌కు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా వెల్‌నెస్ సెంటర్లో మందుల సరఫరా, ఇతర సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, వెంటనే ఫార్మసిస్టులను నియమించాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని వెల్‌నెస్ కో-ఆర్డినేటర్ కృష్ణవేణిని ఆదేశించారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్- రిటైర్డ్ పర్సన్స్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రావు, జిల్లా నాయకులు శిర్ప హనుమాన్లు, ప్రసాదరావు, రాధాకిషన్ ఉన్నారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

నిజామాబాద్ అర్బన్: రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ శశిధర్ డిమాండ్ చేశారు. బుధవారం ఏబీవీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏబీవీపీ నాయకులు బాలకృష్ణ ,రంజిత్, దుర్గదాస్, తదితరులు పాల్గొన్నారు.